క్లుప్తంగా

జాతరకు రావాలని ఎస్పీకి ఆహ్వానం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్పీ, తదితరులు

గుండాల: ఆళ్లపల్లి మండలం పెద్దూరు గ్రామంలో ఈనెల 18 నుంచి 22 వరకు నిర్వహించే రెక్కల రామక్క జాతరకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కొమరం వంశీయులు ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కాంతారావుకు ఆహ్వానం అందజేసినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు రఘుపతి, వెంకటేష్, చంద్రం, సతీష్, రాంబాబు పాల్గొన్నారు.

డీజీఎంకు సన్మానం



సన్మానిస్తున్న సిబ్బంది

మణుగూరు టౌన్: గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా ఎంపికైన ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేశ్‌ను శుక్రవారం గనుల సంక్షేమ విభాగం అధికారులు, మినిస్ట్రీయల్ స్టాఫ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, ఓంకార్‌బాబు, నరేశ్, సాయిశ్వేత, చంద్రకిరణ్, అరుణ్‌తేజ, వంశీకృష్ణ, లక్ష్మణరావు, మధు, రాంచందర్, నర్సింహారావు, షాబుద్దీన్, మినిస్టీరియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

మణుగూరు టౌన్: కొత్తగూడెంలో ఉర్దూఘర్‌లో రేపు(ఆదివారం) జరిగే టీయూసీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ఆర్.మధుసూదన్‌రెడ్డి కార్మికులను కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌ల రద్దుకు పోరాడాలన్నారు. బత్తుల వెంకటేశ్వర్లు, రాజేందర్, నర్సింహారావు, లక్ష్మీనారాయణ, దుర్గయ్య, భరత్, వెంకటేశ్వర్లు, రాఘవులు, వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

మూడో రోజుకు కట్టమైసమ్మ జాతర

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని నారాయణపురం గ్రామ శివారులోని శ్రీ కట్టమైసమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహిస్తున్న వార్షిక జాతర మహోత్సవాలు శుక్రవారం మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సై యయాతి రాజు ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహిస్తున్నారు.

పోషకాహారాన్ని అందించాలి



చిన్నారుల బరువును పరిశీలిస్తున్న సీడీపీఓ

అశ్వారావుపేటరూరల్: మెనూ ప్రకారం పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని సీడీపీఓ ముత్తమ్మ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని గుర్రాల చెరువు, మారుతీనగర్ లోగల అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కేంద్రాల్లోని రికార్డులను తనిఖీ చేసి, స్టాక్ వివరాలు తెలుసుకున్నారు. సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

మణుగూరు రూరల్ : తెలంగాణ ప్రభుత్వ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు దిగాడ్ థెరిస్సా మహిళా మండలి సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తోగ్గూడెం మినీ మేడారంలో శుక్రవారం హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన నిర్వహించారు. ప్రాజెక్ట్ మేనేజర్ వట్టి సాగర్‌రెడ్డి, జీఎస్‌ఎం రాణి, అవుట్‌రిచ్ వర్కర్ నాగభూషణం, సుజాత, ఉష, రజిని, జయలక్ష్మీ, ప్రభావతి, కుమారి ఉన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

ములకలపల్లి: మండలకేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ ఆవాస విద్యాలయం ఆవరణలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, రామచంద్రా మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధ్యాన శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ధ్యానోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. నోడల్ కో ఆర్డినేటర్ బైర్ల బాలకృష్ణ, ప్రసాద్, పిచ్చేశ్వరరావు, గోపీ, మాజీ ఎంపీటీసీ శనగపాటి మోహరమణి, పెద్ద వెంకన్న, సీతారాములు, పద్దం బుజ్జి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, శనగపాటి రవి, సాయి, పద్మ, గొడ్ల రాజు ఉన్నారు.

ఉన్నది కూల్చారు.. మరొకటి మరిచారు!

బస్‌షెల్టర్ లేక మణుగూరులో ప్రయాణికుల అవస్థ

- డిపో దాటని తాత్కాలిక షెల్టర్



అంబేద్కర్ చౌరస్తా వద్ద బస్సు కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

మణుగూరు టౌన్: మణుగూరు అంబేడ్కర్ సెంటర్‌లో ఓ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన బస్‌షెల్టర్ రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చి మూడేళ్లు గడిచింది. అప్పటి నుంచి తాత్కాలిక బస్‌షెల్టర్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణం నడిబొడ్డున ఉన్న అంబేడ్కర్ సెంటర్ అటు పీవీ కాలనీకి, రాయిగూడెం, కమలాపురానికి చౌరస్తాగా ఉంది. అలాంటి ప్రదేశంలో ఉన్న బస్‌షెల్టర్‌ను 2022 ఫిబ్రవరిలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటులో భాగంగా ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో కూల్చారు. విద్యుత్ స్తంభాలను దూరంగా ఏర్పాటు చేయించారు. ఈ నేపథ్యంలో నాటి నుంచి నేటి వరకు తాత్కాలిక బస్‌షెల్టర్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో పట్టణం నుంచి కొత్తగూడెం, ఖమ్మం ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్టాండ్‌కు వెళ్లలేక ఇక్కడే బస్సు ఎక్కాలనుకునే వారు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. డిగ్రీ కళాశాల, ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాలలకు వచ్చే విద్యార్థులకు అంబేడ్కర్ సెంటర్ దగ్గర కావడంతో అక్కడే తమ గమ్యస్థానాలకు ఎక్కి వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో మూడేళ్లు గడుస్తున్నా వర్షాలకు తడుస్తూ, ఎండకు ఎండుతూ బస్సుల కోసం వేచిచూస్తు విద్యార్థులు, ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు.

తాత్కాలిక బస్‌షెల్టర్ ఇక్కడే..

ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన అప్పటి ఆర్టీసీ డీఎం స్వామి తాత్కాలిక బస్‌షెల్టర్ ఏర్పాటుకు నిర్ణయించారు. చౌరస్తాకు కొంచెం దూరంగా బస్సుల వాహనాల ప్రయాణానికి ఇబ్బంది లేకుండా తాత్కాలిక ఇనుప బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని తయారు చేయించారు. అయితే, ఇది సిద్ధమై ఏడాది గడుస్తున్నా డిపోలోనే మూలన పడేసి ఉంది. ఏంటని ఆరా తీస్తే మున్సిపల్ కమిషనర్ అనుమతి లేదని సమాచారం. ఫలితంగా బస్ షెల్టర్ నిరుపయోగంగానే ఉంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, మున్సిపల్



బస్ డిపోలో ఉన్న తాత్కాలిక బస్ షెల్టర్

అధికారులు రానున్న ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాత్కాలిక బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇక్కట్లను తొలిగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

న్యాయమూర్తిపై దాడి దుర్మార్గమైన చర్య



భద్రాచలంఅర్బన్: నిరసనలో న్యాయవాదులు



దమ్మపేటలో..



మణుగూరు రూరల్ : నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

భద్రాచలంఅర్బన్: రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తిపై దాడికి ప్రయత్నించడం దుర్మార్గమైన చర్య అని అంతటి చర్యకు పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసచారి ఉన్నారు.

మణుగూరు రూరల్ : మహిళా న్యాయమూర్తిపై దాడి ఘటన ఖండిస్తూ మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్లబ్యాడ్జీలతో విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేదరమెట్ల శ్రీనివాసరావు, న్యాయవాదులు దాసరి కవిత, చిర్రా సరస్వతి, కందిమళ్ల నరసింహారావు, సర్వేశ్వరరావు, కుర్మా విజయరావు, కామసాని వీరమధుసూదన్, జాడి చచొక్కారావు, నిమ్మనగోటి సావిత్రి, భాస్కర్‌రావు, రుద్ర వెంకట్, నాగార్జున్‌రెడ్డి, రమేష్, మోహన్ సాయి, సునీత, సుస్మిత, సాంబ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దమ్మపేట: రంగారెడ్డి జిల్లా కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న మహిళా న్యాయమూర్తిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దమ్మపేట కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు విధులను బహిష్కరించి, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... మహిళా న్యాయమూర్తిపై కోర్టులో చేసిన దాడిని, న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా అభివర్ణించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్, న్యాయవాదులు లక్కినేని నరేంద్ర, ఉడతనేని శ్రీనివాస్, గొంది మురళి, గొళ్ల భవాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులను గుర్తించేందుకు సర్వే



మాట్లాడుతున్న కమిషనర్ ప్రసాద్

మణుగూరు రూరల్ : మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని భూముల సరిహద్దులను గుర్తించేందుకు సర్వే చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సర్వే డిపార్ట్‌మెంట్ ఏడీ బి.శ్రీనివాసరావు, సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సర్వేలో భాగంగా అన్ని భూములను గుర్తించి వాటికి సరిహద్దులు ఏరాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఐ శ్రీనివాసులు, సర్వేయర్లు లక్ష్మణ్, నరేష్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది భాస్కర్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పుల్వామా అమర జవాన్లకు నివాళి



చర్ల: నివాళులర్పిస్తున్న విద్యార్థులు



భద్రాచలంటౌన్: పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో..

భద్రాచలంటౌన్: పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు భద్రాచలం పట్టణంలోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, కేఎస్ఎల్‌వీ ప్రసాద్, సుబ్బయ్య చౌదరి, నాళం సత్యనారాయణ, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, రాజబాబు, మురళీకృష్ణ, బందు నరసింహారావు, దాసు, ఐలయ్య, రాంబాబు, సత్యనారాయణ, సుబ్బారావు, రాజు ఉన్నారు.

చర్ల: చర్లలోని గురుదేవ్ విద్యాలయంలో ఏర్పాటు అమరులైన జవాన్ల చిత్రపటాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ హెచ్‌జీవీ గిరిప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మణుగూరుటౌన్: అమరజవాన్లకు నివాళులర్పిస్తూ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తా నుంచి వీ గ్రౌండ్ వరకు ఈ ర్యాలీ సాగింది.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అశ్వాపురం: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ప్రసన్నకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అశ్వాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

పాఠశాల కాంప్లెక్స్ స్థాయి బాలమేళా



ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఎంఈఓ

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల జెడ్పీ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ స్థాయి బాలమేళాను ఎంపీయూపీఎస్ చిన్నబండిరేవు పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కాంప్లెక్స్ పరిధిలోని 24 పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను ప్రదర్శించారు. ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు చిన్న నల్లబల్లి, చిన్న బండిరేవు, బైరాగులపాడు ఎంపీపీఎస్‌లు అందుకున్నాయి. ఎంఈఓ సున్నం సమ్మయ్య, బెక్కంటి శ్రీనివాసరావు, ప్రభాకర్, వేముల శ్రీను, నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



క్రీడా సామగ్రితో విద్యార్థులు

గుండాల: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎంఈఓ కొమరం శాంతారావు అన్నారు. ఆళ్లపల్లి మండలంలోని మైలారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు జోగ రాంబాబు, జి. కుమార్ రాజా, బాయమ్మ ఉన్నారు.

త్రిష స్ఫూర్తితో రాణించాలి

బూర్గంపాడు: అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న భద్రాచలం క్రికెటర్ త్రిషను స్ఫూర్తిగా తీసుకుని యువత క్రీడల్లో రాణించాలని సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్ అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సారపాక రాజీవ్‌నగర్‌లో సూపర్-బి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.

లైట్లు ఏర్పాటు

దుమ్ముగూడెం: మండలంలోని తూరుబాక గ్రామ శివారులోని డైవర్షన్ రోడ్డు మీద శుక్రవారం ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేశారు. డైవర్షన్ రోడ్డులో తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటుండగా స్పందించిన తహసీల్దార్ అశోక్‌కుమార్ లైట్లను ఏర్పాటు చేశారు. జీపీకార్యదర్శి ఉబ్బా శ్వేత, సిబ్బంది ఉన్నారు.

వనదేవతల సన్నిధిలో పోటెత్తిన జనం



పూజలు చేస్తున్న భక్తులు

చండ్రుగొండ : మండలంలోని మారుమూల ఆదివాసీ గ్రామమైన బెండాలపాడు శివారు కనకగిరి అటవీప్రాంతంలో వేంచేసి ఉన్న సమ్మక్క సారాలమ్మ జాతర మూడోరోజు శుక్రవారం భక్తులు పోటెత్తారు. వందలాది మంది ఆదివాసీలు దేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బీఆర్‌ఎస్ నాయకురాలు వగ్గెల పూజ దేవతలను దర్శించుకుని పూజలు చేశారు.

పరామర్శ



బాధితున్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట : అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న పలువురిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం పరామర్శించారు. మండలంలోని గండుగులపల్లికి చెందిన జారే నాగేశ్వరరావు, మొద్దులగూడెంకు చెందిన బత్తుల మారేశ్వరరావును, ములకలపల్లి మండలం చాపరాలపల్లి గ్రామానికి చెందిన మిర్యాల లక్ష్మిని పరామర్శించారు.

కల్లుగీత సంఘం కమిటీ ఎన్నిక

అశ్వారావుపేటరూరల్: కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు జరిగిన సమావేశంలో సంఘం అశ్వారావుపేట మండల అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్(గోవింద్), కార్యదర్శిగా మోర్ల దుర్గారావు, ఉపాధ్యక్షుడిగా ఆరేపల్లి రామగౌడ్‌లను ఎలక్షన్ ఆఫీసర్ రమేష్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ బాధ్యులు తెలిపారు. నాయకులు సాంబశివరావు, సత్యనారాయణ, శ్రీను, నాగరాజు, మురళి, అంజయ్య, వెంకన్నబాబు ఉన్నారు.

భవిష్యత్ కార్యాచరణపై సమావేశం

భద్రాచలంటౌన్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గాంధీపథం పేరుతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశామని, కాంగ్రెస్ ప్రస్తుతం వారిని ఉపయోగించుకోవడం లేదని త్వరలో సమావేశమై భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుందామని అంతర్జాతీయ గాంధీపథం అధ్యక్షులు డా.భూసిరెడ్డి శంకర్‌రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా గాంధీపథం అసెంబ్లీ నియోజకవర్గ నాయకులకు శుక్రవారం ఆయన లేఖలు రాశారు. ఉమ్మడి రాష్ట్ర సీఎం దివంగత వైఎస్సార్ సూచనతో జిల్లా వ్యాప్తంగా అనేక శిక్షణా తరగతులను నిర్వహించి గాంధీపథం పేరుతో 2007 నుంచి 2015 వరకు కాంగ్రెస్ బలోపేతం చేసామని తెలిపారు. డీసీసీ కార్యాలయంలో ఉన్న గాంధీపథం చాంబర్‌ను రేణుక చౌదరి తొలగించడంతో విఘాతం కలిగిందని, సమావేశ తేదీని త్వరలో ప్రకటిస్తామని లేఖల్లో పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక పునరుద్ధరణకు అవకాశం



దువా చేస్తున్న ముస్లింలు

కరకగూడెం: ఆధ్యాత్మిక పునరుద్ధరణకు ప్రతీ ఒక్కరికి అవకాశం ఉంటుందని, మనిషి తన ఆత్మను శుద్ధి చేసుకోవాలని కరకగూడెం జామా మస్జీద్ మౌలానా మొహమ్మద్ ఫిరోజ్ సూచించారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా ముస్లింలు షబ్‌ఏబరాత్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం రాత్రి నుంచి మండల కేంద్రంలోని జామా మసీద్‌లో జాగారం నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేసి దువా చేశారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి



అధికారులతో మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

అశ్వాపురం: దొంగతనాలపై భారజల కర్మాగారం అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గౌతమీనగర్ కాలనీ అతిథి గృహంలో శుక్రవారం మణుగూరు భారజల కర్మాగారం అధికారులతో, సెక్యూరిటీ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ సీసీ కెమెరాలు, పెట్రోలింగ్, పాయింట్ బుక్స్ ఏర్పాటు, కొత్త వ్యక్తులకు పాసుల జారీపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఇటీవల పాల్వంచ ప్రాంతంలో దొంగతనాలు జరిగిన దృష్ట్యా ప్రత్యేక ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో భారజల కర్మాగారం సీఏఓ వేణు, ఐఆర్ఓ లత, ఏఎస్ఓ రమణబాబు, సీఐ అశోక్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్, ఫ్యామిలీ పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగాల సంఘం భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో 35 మందికి లైఫ్ సర్టిఫికెట్లు శుక్రవారం అందజేశారు. మీ సేవ టీయాప్ పోలియో జీవస్ ప్రమాస్ ద్వారా శాఖ పరిధిలో ఉన్న పెన్షనర్లకు ప్రత్యేక క్యాంపు నిర్వహించి 35 మందికి లైఫ్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం అధ్యక్షుడు జి. భూషణ్‌రావు, జిల్లా సహాయ అధ్యక్షుడు అజరయ్య, సభ్యులు సత్తిరాజు, గాంధీ, తులసమ్మ, కొండమ్మ తదితరులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న గ్రామీణ వైద్యులు

అశ్వారావుపేటరూరల్: ఈ నెల 18న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో జరిగే రాష్ట్ర గ్రామీణ వైద్యుల ఆత్మ గౌరవసభ పోస్టర్లను ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సత్యవరపు జగదీష్ ఆవిష్కరించారు. శుక్రవారం అశ్వారావుపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ హాయంలో శిక్షణ పొందిన 13 వేల మంది కమ్యూనిటీ పారామెడిక్స్‌కు తక్షణమే సర్టిఫికెట్లను ఇవ్వాలని, మిగిలిన గ్రామీణ వైద్యులకు కుడా ఆరు నెలలపాటు శిక్షణ ఇవ్వాలని కోరారు. హాలో ఆర్ఎంపీ-ఛలో హైదారాబాద్ ఆత్మగౌరవసభను సంఘాలకు అతీతంగా తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సత్యనారాయణ, కృష్ణారావు, ఎస్ చంద్రశేఖర్, ప్రేమ్‌సాగర్, ఎంజీ శంకర్, ఎస్‌కే సీలార్, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



చక్రస్నానంలో పాల్గొన్న భక్తులు

బూర్గంపాడు: సారపాక సత్యధామంలోని శ్రీ సత్యనారాయణస్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ముగిశాయి. 10న ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా హోమాలు, స్వామివారి కల్యాణం, ఊరేగింపు తదితర కార్యక్రమాలు కొనసాగాయి. శుక్రవారం సుదర్శన హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి చక్రస్నానం కార్యక్రమాన్ని పవిత్ర గోదావరి నదిలో నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న జీఎం, అధికారులు

మణుగూరు టౌన్: కొన్నేళ్లుగా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ ఇటీవల ప్రమాదానికి గురైన వెంకన్నకు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు వెంకన్న పరిస్థితి గుర్తించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కాంట్రాక్టర్ తమవంతు సాయంగా 24,500 నగదు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతరకు ఏర్పాట్లు పూర్తి..

- రేపటి నుంచి రేగులగండి లింగమంతుల జాతర
- మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించేందుకు సిద్ధం



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

అశ్వాపురం: అశ్వాపురం-మణుగూరు మండలాల సరిహద్దులోని మారుమూల గ్రామమైన రేగులగండి గుట్టపై వెలిసిన లింగమంతుల స్వామి ఆలయం వద్ద ఆదివారం నుంచి మూడు రోజుల పాటు శ్రీ భవాని లింగమంతుల స్వామి జాతర అత్యంత వైభవంగా జరగనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే రేగులగండిలో జరిగే లింగమంతుల జాతరకు ప్రత్యేకత ఉంది. జాతర నిర్వహణ కమిటీ బాధ్యులు, అశ్వాపురం, మణుగూరు మండలాల యాదవ కుల పెద్దలు, సంఘం కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

రెండేళ్లకొకసారి.. మూడు రోజుల పాటు...

1982వ సంవత్సరంలో రేగులగండి చెరువు పక్కన గుట్టపై లింగమంతుని స్వామి వెలిశాడని గుట్టపై ఆలయం నిర్మించి అప్పటినుంచి ప్రతీ రెండేళ్ల కొకసారి వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. జాతరలో భాగంగా ఆదివారం జగ్గారం గ్రామం నుండి శివభవాని రథాల్లో యాదవులు పెద్ద సంఖ్యలో రేగులగండి చేరుకుంటారు. ఈనెల 17న ఉదయం బోనాల ఉత్సవంతో జాతర ప్రారంభమవుతుంది. బోనాల అనంతరం శ్రీ భవాని లింగమంతుల స్వామి కల్యాణం, క్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. 18న చంద్రపట్నం, పాడుపు గొర్రె, వరదపాశంతో లింగమంతుని జాతర ముగుస్తుంది. జాతరకు సంబంధించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ, యాదవ సంఘం నాయకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.